## చెట్లపై గొడ్డలి వేటు

**గుట్టుచప్పుడు కాకుండా నరికివేత**

- సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకునేనా ?

7లో..

- ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన తుఫాన్ వాహనం.. ఒకరి మృతి
- భార్యపై అనుమానంతో బ్యాట్‌తో కొట్టి చంపిన భర్త : అనాధలైన ఇద్దరు పిల్లలు
- ఆటో అదుపు తప్పి.. నలుగురికి గాయాలు
- తూప్రాన్ లో రోడ్డు ప్రమాదం

లోపలి పేజీల్లో..


తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

సోమవారం, నవంబర్ 10, 2025 | సంపుటి-1 సంచిక-328 పేజీలు-7

The Largest Readers Local Digital Daily




# వారి రూటు సపరేటు!

## ఖాకీ వనంలో కలుపు మొక్కలు

- పోలీస్ శాఖలో మారని అధికారుల వైఖరి
- అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్న వైనం
- అదనపు ఆదాయంపైనే నజర్
- భూ కబ్జాదారులు, రియల్టర్లకు సపోర్ట్
- ఇసుక, మట్టి మాఫియాకు అడ్డు అదుపు లేదు
- పోలీస్ శాఖ పరిణామాలపై జిల్లాలో హాట్ టాపిక్
- పోలీస్ బాస్ కు సవాలుగా మారిన కరప్షన్

సిరి ఫోకస్

కొందరు అవినీతి అధికారుల పనితీరు పోలీస్ శాఖకు మాయని మచ్చగా మారుతోంది. విధులు పక్కనపెట్టి సొంత వ్యవహారం చక్కదిద్దుకుంటున్న తీరు విసుగొలుపుతోంది. సివిల్ తగాదాల తలదూర్చి అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్న వ్యవహారం బట్టబయలవుతోంది. ప్రభుత్వ ఆదేశాలను పక్కన పెడుతూ భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ఇసుక, మట్టి మాఫియా కు వెన్నుదన్నుగా నిలుస్తూ కొందరు అధికారులు ఖాకీ వనంలో కలుపు మొక్కలుగా తయారయ్యారు. ఎవరైనా న్యాయం కోసం వెళ్తే జులుం ప్రదర్శిస్తున్నారు.మెదక్ లో ఇసుక, మట్టి మాఫియా కు అడ్డు అదుపు లేకుండా పోతోంది. మెదక్ జిల్లాలోని పలువురు సిఐ లు మాఫియా కు రెడ్ కార్పేట్ పరుస్తూ.. చోటా మోట ట్రాక్టర్లను పట్టుకొని కేసులు చేశామని చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక మంది పోలీస్ అధికారులు,సిబ్బంది అక్రమాలకు పాల్పడుతునప్పటికి 'దొరికినప్పుడే దొంగ' అన్న చందంగా జిల్లా పోలీసు యంత్రాంగం తయారైంది.. పోలీస్ శాఖలో నెలకొన్న పరిస్థితిపై సిరి-ఫోకస్..

(మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్)

3

# రాంగ్ రూటు తప్పదు వేటు!



## వాహనదారులకు తప్పదు మూల్యం

- షార్ట్ కట్ పేర ప్రమాదాలకు హేతువు
- సంగారెడ్డిలో నిత్యకృత్యంగా మారిన ప్రమాదాలు
- ఎఫ్ఐఆర్‌తో పాటు జైలు శిక్ష
- రాంగ్ రూట్ డ్రైవింగ్‌తో నిత్యకృత్యంగా ప్రమాదాలు
- ప్రమాదాలకు కేంద్రంగా పోతిరెడ్డిపల్లి చౌరస్తా

4

రాంగ్‌సైడ్ డ్రైవింగ్ అనేది మోటర్ వెహికిల్ యాక్ట్ 119/177, 184 సెక్షన్ల ప్రకారం నేరం. వారిపై భారతీయ న్యాయ సంహిత 125, 281 చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు. అలాగే వారు ప్రమాదాలకు కారణమైతే వారికి ఆరు నెలల నుంచి మూడేండ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో కేసు తీవ్రత ఆధారంగా జైలు శిక్షతో పాటు జరిమానా కూడా పడవచ్చు. ఇదంతా ఎందుకు చెబుతున్నామంటే...జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జాతీయ రహదారి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో రాంగ్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు తీవ్రమవుతున్నాయి. వీటిని నివారించేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకోనున్నారు. -సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)

# గుమ్మడిదల మున్సిపాలిటీలో సమస్యల తిష్ట

- సమస్యలను పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం
- కంపు కొడుతున్న బొంతపల్లి
- పట్టింపు లేని మున్సిపాలిటీ



2






### భక్తులతో కిటకిటలాడిన

# భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయం



- వీరభద్ర స్వామిని దర్శించుకున్న భక్తులు
- ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు
- అతి భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

**గుమ్మడిదల, నవంబర్ 9 (సిరి న్యూస్ ):** కార్తీక మాసంలో వరుసగా రెండు రోజులు సెలవు దినాలు కావడంతో ఆలయం వీరభద్ర నామ స్మరణతో కిటకిటలాడింది. దర్శనానికి సైతం బారులు తీసే పరిస్థితి ఎదురయింది. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో శని ఆదివారాలు సెలవు దినాలు కావడంతో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుండి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకాలను నిర్వహించారు. భద్రకాళి మాత అమ్మవారి వద్ద కుంకుమార్చన కార్యక్రమాన్ని దంపతుల చేత ఆలయ అర్చకులు మంత్రో చరణముల మధ్య నిర్వహించారు. మొక్కుబడులను భక్తులు చెల్లించుకున్నారు. అదేవిధంగా భక్తులు దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు.

### సత్యనారాయణ స్వామి వ్రతాలు

కార్తీక పౌర్ణమిలో ఆలయాల వద్ద సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించుకుంటారు. అందులో భాగంగా వీరభద్ర స్వామి ఆలయంలోని సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు ఉదయం నుండి బారులు తీసి సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను చేయించుకున్నారు ఎక్కడ చూసినా ఆలయం భక్తులతో కిటకిటలాడిపోయింది.

### భక్తులతో కిటకిటలాడిన ఆలయం

ఆదివారం వీరభద్ర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఎక్కడ చూసినా భక్తుల జన సందోహమే కనబడింది. దర్శనం కోసం భారీగా క్యూ లైన్ లో భక్తులు నిలబడినారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులు అతి భారీ సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకోవడంతో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, కార్యనిర్వాహణ అధికారి శశిధర్ గుప్తా, ధర్మకర్త భాజ భాస్కర్ గౌడ్ , ఆలయ సిబ్బంది, అర్చకులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టే క్యూ లైన్ ల ద్వారా దర్శన సౌకర్యం కల్పించారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీలో సమస్యల తిష్ట

- సమస్యలను పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం
- కంపు కొడుతున్న బొంతపల్లి పట్టింపు లేని మున్సిపాలిటీ





**గుమ్మడిదల రూరల్ , నవంబర్ 9 సిరి న్యూస్):** బొంతపల్లి గ్రామం అసలే పారిశ్రామిక వాడ ప్రాంతం. నిత్యం జనంతో కిటకిటలాడుతుంది. ఏదో ఒక సమస్య ఎప్పుడు ఉంటూనే ఉంటుంది. పరిశ్రమలు వెదజల్లే కాలుష్య వాయులతో నిత్యం జనం బేజారవుతూనే ఉంటారు అది ఎలా ఉంటే గ్రామంలో నెలకొన్న సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. రోడ్లపై మురికి నీరు పారడం డ్రైనేజ్ గుంతలలో చెత్తాచెదారం తొలగించకపోవడం రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారని పారపోయడం జరుగుతున్న మున్సిపల్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. మున్సిపాలిటీ ఏర్పాటు జరిగిన తర్వాత అభివృద్ధి జరుగుతుందనుకున్నా ప్రజలకు శాపంగా మారిందనీ గ్రామస్తులు వాపోతున్నారు గతంలో గ్రామ పంచాయతీలుగా ఉన్న సమయంలోనే సమస్య తీసుకపోయినా వెంటనే అధికారులు గానీ వార్డు సభ్యులు గాని సర్పంచ్ గాని సమస్యలను వెంటనే పరిష్కరించే వారు నేడు మున్సిపాలిటీ గా మారడంతో సమస్యలను పట్టించుకోవడంలో మున్సిపల్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.



### మున్సిపాలిటీ ఏర్పాటుతో మారని గ్రామాలు

గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారడంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆశపడిన గ్రామ ప్రజలకు నిరాశే మిగులుతుంది. గ్రామంలో నెలకొన్న సమస్యలు గ్రామ పంచాయతీ వ్యవస్థ ఉన్న సమయంలో త్వరగా నెరవేరేది కానీ మున్సిపాలిటీగా మారిన నాటి నుండి సమస్య పరిష్కరించడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామాలలో గ్రామ వార్డు అధికారులు ఉన్నప్పటికీ కేవలం మున్సిపాలిటీ కేంద్రానికి పరిమితమవుతున్నారు తప్ప గ్రామాలలో ఎక్కడ సమస్యలు పరిష్కరించిన పాపాన పోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు నిత్యం ఏ గ్రామ వార్డు అధికారులు సైతం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఏదో ఒక పని కుంటి సాకు చెప్పుతూ మున్సిపాలిటీ కేంద్రానికి పరిమితం అవుతున్నారు. గ్రామాలలో గ్రామ వార్డు కార్యాలయాలు ఉన్నప్పటికీ ఏ పనులు కోసమైనా గుమ్మడిదల మున్సిపాలిటీ కార్యాలయానికి రావాల్సిందే తప్ప గ్రామాలలో చెప్పుకునే అవకాశం లేకుండా పోయిందని గ్రామస్తులు తెలిపారు.



# వారి రూటు సపరేటు!

## ఖాకీ వనంలో కలుపు మొక్కలు

**సిరి ఫోకస్**

- పోలీస్ శాఖలో మారని అధికారుల వైఖరి
- అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్న వైనం
- అదనపు ఆదాయంపైనే నజర్
- భూ కబ్జాదారులు, రియల్టర్లకు సపోర్ట్
- ఇసుక, మట్టి మాఫియాకు అడ్డు అదుపు లేదు
- పోలీస్ శాఖ పరిణామాలపై జిల్లాలో హాట్ టాపిక్
- పోలీస్ బాస్ కు సవాలుగా మారిన కరప్షన్

(మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్):
మెదక్ జిల్లాలో రెండు సబ్ డివిజన్లు 6 పోలీస్ సర్కిల్లు 23 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఆయా స్టేషన్లలో పనిచేస్తున్న కొందరు పోలీస్ అధికారులు తమ రూటే సపరేటు" అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారనే ఆరోపణలనేకం. ఈ నేపథ్యంలో సివిల్ తగాదాల్లో తలదూర్చుతున్నారు. భూ కబ్జా దారులు రియల్టర్లకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. తమతో అవగాహన కుదుర్చుకుని అక్రమార్కులకు అన్నీ తామై సహకరిస్తున్నారు. అందినకాడికి దండుకోవడానికి సామాన్య ప్రజలపై జులుం ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా భూవివాదాలు, ఇసుక, మట్టి మాఫియాల్లో కలగజేసుకోవద్దని ప్రభుత్వ ఆదేశాలను పెడచెవిన పెడుతున్నారు.. అవినీతిపరులపై వేటు పడుతున్నప్పటికీ తమ వైఖరి మార్చుకోవడం లేదు. దీంతో పోలీస్ శాఖ ప్రతిష్ట మసకబారుతోంది. అక్రమాలు, అన్యాయాలకు అరికట్టఅడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్లు చందాలకు నిలయాలుగా మారా యన్న ఆరోపణలున్నాయి. బాధితులకు అండగా ఉండాల్సిన రాణాలు డబ్బున్న వారికి భరోసా కేంద్రాలుగా నిలుస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలు సమస్యలతో ఫిర్యాదులు ఇచ్చేందు కు వెళితే. న్యాయం జరుగుతుందనే ఆశ బాధితులకు కల్పించే స్థితి పోలీస్ స్టేషన్లలో లేదన్న ప్రచారం ఉంచి పొలిటికల్ బలం,దనబలమున్నవారికి రెడ్ కార్పెట్ పరుస్తూ బాధితులను పట్టిపీడించే కేంద్రాలుగా స్టేషన్లు మారాయనే ఆరోపణలున్నాయి. స్టేషన్ పరిధిలో నడుస్తున్న వ్యాపారులు కప్పంకడితే సరి లేదంటే వ్యాపారం జరగని పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. వ్యాపారాన్ని బట్టి నెలవారిగా స్టేషన్ కు ముడుపులు చెల్లించాల్సిందేననే షరతులు విదించినట్లు సమాచారం .అది పాటించని వ్యాపారులు ముందుకు సాగే పరిసితి ఉండదని తెలిసింది. నెల వారీ వసూళ్లకు స్టేషన్ కు ఒక కింద స్థాయి ఉద్యోగని ప్రత్యేకంగా నియమించుకున్నట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లాలోని మెజార్టీ పలు పోలీస్టేషన్ల పరిదిలో ఇలాంటి ఆరోపణలున్నాయని సమాచారం. బాధితులకు అండగా నిలవాల్సిన పోలీస్ రాణాలు వసూ ళ్లకు కేంద్రాలు గా మారడం ఈ దందాలపై శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతో సామాన్యులకు రక్షణ,న్యాయం అందని ద్రాక్షలా మారాయన్న చర్చ జరుగుతోంది.

### బాధితులను వదలని పరిస్థితి

ఏదైనా కేసు విషయమై ఫిర్యాదు ఇచ్చేందుకు వెళితే కిందిస్థాయి సిబ్బంది నుంచి స్టేషన్ అధికారి వరకు స్థాయిల వారీగా ముడుపులు కట్టాల్సిందేనన్న ప్రచారం ఉంది.కష్టాల్లో వచ్చిన వారికి రక్షణగా నిలువాలనే వాతావరణం పోలీస్ స్టేషన్ లలో కనిపించడంలేదనే విమర్శలు న్నాయి. ఆపదతో వస్తే అందినకాడికి దండుకున్నాకే కేసు పురోగతి కాస్త ముందుకు వెళుతుందన్న ఆరోపణ లున్నాయి. పిర్యాదుదారు పక్షాన పోలీసులు నిలబడతారనే గ్యారంటీ సైతం ఉండదనే విమర్శలున్నాయి. ఫిర్యాదులో పేర్కొన్న వ్యక్తి స్టేషన్ అధికారికి తెలిసినా,ఆర్థికంగా గట్టివాడైనా, రాజకీయ పలుకుబడి ఉన్నా అంతే సంగతులు.పిర్యాదు ఇచ్చిన ముడుపులు, ఫిర్యాదులు నీటిపాలు కావల్సిందేననే ఆరోపణలున్నాయి. పైరవీకారులకే స్టేషన్లో పైచేయిగా ఉంటుం దనే ప్రచాదం ఉంది. ప్రస్తుతం రియల్టర్లు స్టేషన్ ను ఎలుతున్నారనే విమర్శలున్నాయి.

### అధికారులకు పంపకాలు

ఆయా స్టేషన్లకు అందే ముడుపుల నుంచి స్థాయిని బట్టి తలా ఇంత పంపకాలు జరుపుతారనే విమర్శలున్నాయి. ఆయా స్టేషన్ అధికారులు పైస్థాయి అధికారులకు నెలవారీ మామూళ్ళ ముట్ట చెబుతారనే ఆరోపణలున్నాయి.దందాలు చేసేవారి నుంచి వసూలు చేసి పైస్థాయి అధికారులకు నెలవారీ మామూళ్లు ముట్టజెప్పుతారనే విమర్శలున్నాయి. ముడువులు చెల్లించని స్టేషన్ అధికారులపై ఉన్నతాధికారులకు చిన్నచూపు ఉంచటంతోపాటు శాఖాపరంగా జరిగే పనుల్లో అడ్డంకులు తప్పవనే ఆరోపణలున్నాయి. శాఖ ఆదికారులకు చెల్లించకపోవడంతో పాటు తనకు పోస్టింగ్ రావడానికి సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధి అవసరాలకు స్టేషన్ అధికారులు ఏటీఎంగా ఉపయోగపడతారనే ప్రచారం ఉంది. ప్రజాప్రతినిదులు ఆయా స్టేషన్ పరిధిలో నిర్వహించే సభలు, సమావేశాల ఖర్చులు పోలీస్ అధికారులపై రుద్దుతున్నారన్న ఆరోపణలున్నాయి.ఇన్ని రకాల ఖర్చులు భరించలేక ఆయా స్టేషన్ల పరిధిలోని వ్యాపారుల నుంచి నిర్బందంగా వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి. మొత్తంగా జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లు దందాకోరులకు రక్షణగా నిలుస్తున్నాయ ప్రచారం ఉండటం గమనార్హం.జిల్లా పోలీస్ బాస్ దృష్టి పెడితే ఎన్నో అక్రమాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి.

### వ్యాపారానికో రేటు

వ్యాపారం చేసుకోవాలంటే సంబందిత పోలీసు స్టేషన్ లకు నెలవారి కప్పం కట్టాల్సిందేనన్న ప్రచారం వుంది.వ్యాపారాన్ని బట్టి ఆయా స్టేషన్ అధికారులు నెలవారి మొత్తన్ని నిర్ణయించి నిర్బందంగా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా క్రషర్స్ బార్లు, వైన్స్ ఇసుక దందా, మొరం,మట్టి దందా, బియ్యం దందాలు చేసేవారు తప్పకుండా చెల్లించాలనే షరతు ఉన్నట్లు సమాచారం .జిల్లాలోని చాలా పోలీస్టేషన్లకు ఈ వ్యాపారుల నుంచి నెలవారీగా ముడుపులు అందుతున్నట్లు తెలిసింది. క్రషర్స్ నుంచి రూ 25.వేల నుంచి రూ 50 వేల వరకు,10వేల వరకు, బార్లనుంచి రూ.30వేలు, వైన్స్ నుంచి రూ.20 అక్రమ బియ్యం (పీడీఎస్) దందా చేసే వారు.. రూ.50వేలు నెలవారిగా చెల్లిస్తున్నట్లు తెలిసింది. నిత్యం ఇసుక. మొరం, మట్టి దందా చేసే వారి నుంచి నెలవారి ముడుపులు అందుతున్నాయనే ప్రచారం ఉంది.




# రాంగ్ రూటు తప్పదు వేటు!

రాంగ్‌సైడ్ డ్రైవింగ్ అనేది మోటర్ వెహికిల్ యాక్ట్ 119/177, 184 సెక్షన్ల ప్రకారం నేరం. వారిపై భారతీయ న్యాయ సంహిత 125, 281 చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు. అలాగే వారు ప్రమాదాలకు కారణమైతే వారికి ఆరు నెలల నుంచి మూడేండ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో కేసు తీవ్రత ఆధారంగా జైలు శిక్షతో పాటు జరిమానా కూడా పడవచ్చు. ఇదంతా ఎందుకు చెబుతున్నామంటే...జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జాతీయ రహదారి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో రాంగ్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు తీవ్రమవుతున్నాయి. వీటిని నివారించేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకోనున్నారు.

## వాహనదారులకు తప్పదు మూల్యం

- షార్ట్ కట్ పేర ప్రమాదాలకు హేతువు
- సంగారెడ్డిలో నిత్యకృత్యంగా మారిన ప్రమాదాలు
- ఎఫ్ఐఆర్‌తో పాటు జైలు శిక్ష
- రాంగ్ రూట్ డ్రైవింగ్‌తో నిత్యకృత్యంగా ప్రమాదాలు
- ప్రమాదాలకు కేంద్రంగా పోతిరెడ్డిపల్లి చౌరస్తా





**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 9 (సిరి న్యూస్):** రయ్ మని వెళుతున్నది రాంగ్ రూట్‌లో...అందులోనూ జాతీయ రహదారిపై..జరగరాని ఘోరం జరిగితే ఎలా? రాంగ్ రూట్‌లో దూసుకెళ్లే 'ప్రాణాల'కు పూచీ ఎవరిది? సంగారెడ్డి పట్టణంలో ఉన్న ప్రధాన రహదారి హైదరాబాద్ నుండి సంగారెడ్డి వైపు వస్తున్న జాతీయ రహదారి పైన జంజాం దాబా దాటిన చౌరస్తాకి 600 మీటర్ల దూరంలో ఒక యూటర్న్ ఉంటుంది. ఈ మధ్యలో రోడ్డు దాటాలన్న వాహనాలు ఒకవైపు నుండి మరోవైపు వెళ్లాలన్నా శిల్పా వెంచర్ వద్ద ఉన్న బారికేట్లను తొలగించి ప్రమాదం అని తెలిసినా కూడా వాహనదారులు రాంగ్ రూట్లో వెళ్తున్నారు. జంజాం దాబా నుండి హోప్ న్యూరో ఆస్పత్రికి, బాలాజీ ఆసుపత్రికి వచ్చే ప్రజలు పలు వ్యాపార సముదాయాల వాహనదారులు సంగారెడ్డి చౌరస్తా వైపు రాంగ్ రూట్ లోనే వస్తున్నారు. ఇది ప్రమాదకరమని తెలిసినా.. ప్రమాదాలు జరుగుతాయని తెలిసినా కూడా రాంగ్ రూట్లోనే నిత్యం ప్రయాణాలు సాగిస్తున్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ నుండి సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ వెళ్లాలంటే చౌరస్తా వద్ద నుండి సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ వైపు నిత్యం వాహనాలు రాంగ్ రూట్లోనే వెళ్తుంటాయి. మల్కా పూర్ చౌరస్తా నుంచి సంగారెడ్డి చౌరస్తా వైపు వచ్చే వాహనాలు రాంగ్ రూట్లో వచ్చి చౌరస్తా వైపుకు ఎదురెదురుగా రోడ్డు దాటుతూ వెళ్లడం ఇక్కడ సర్వసాదారణం. ఇది కాకుండా జహీరాబాద్ బస్టాప్ లో దిగిన ప్రజలు సంగారెడ్డి పట్టణం వైపు సంగారెడ్డి పట్టణం నుండి వచ్చే ప్రజలు వివిధ బస్టాప్ అయిన హైదరాబాద్ వైపు, జహీరాబాద్ వైపు వెళ్లే బస్సు స్టాప్ లకు నిత్యము చౌరస్తాలో పాదచారులు వందల సంఖ్యలో రోడ్డు దాటుతుంటారు. ఈ సమయంలో రాంగ్ రూట్లో వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలు జరిగిన సందర్భాలు, చనిపోయిన దాఖలాలు చోటుచేసుకున్నాయి. ఇలా నిత్యం సంగారెడ్డి చౌరస్తాలో భారీ వాహనాలు, లారీలు, టూవీలర్లు, ఆటోలు రాంగ్ రూట్లో వెళ్తున్నప్పటికీ పట్టించుకునేవారు కరువయ్యారు. ఈ వాహనాలు పోలీసు స్టేషన్ ముందు నుంచే రాంగ్ రూట్‌లో వెళ్తున్నా పట్టించుకునే వారు లేరు. వరుస ప్రమాదాల్లో పెద్ద సంఖ్యలో ప్రాణాలు పోతున్నా ప్రమాదాలకు కారణాలు వెతకడం, తగు చర్యలు తీసుకోకపోవడం వలన తరచూ సంగారెడ్డి చౌరస్తాలో ప్రమాదాలు జరగడం అనునిత్యంగా మారిపోయింది. పోలీసులు తరచూ అన్ని చర్యలు చేపట్టినప్పటికీ రాంగ్ రూట్ ప్రయాణాల వల్ల ఏర్పడే ప్రమాదాలు అమాయకులను బలి తీసుకుంటుంది. ఇప్పటికైనా సంగారెడ్డి చౌరస్తాలో రాంగ్ రూట్లో వచ్చే వాహనాలపై తగు చర్యలు తీసుకొని ప్రమాదాలను అడ్డుకట్ట వేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.



### యూటర్న్ తీసుకోవడం ఎందుకు..టైం వేస్ట్..

యూటర్న్ తీసుకోవడం ఎందుకు.. టైం వేస్ట్.. రాంగ్ రూట్‌లో పోదాం అని చాలా మంది వాహనదారులు తప్పిదం చేస్తుంటారు. ఇలా అయితే మీకు శిక్ష తప్పదు. రూల్స్ అతిక్రమించడం వల్లే ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని గుర్తించిన పట్టణ ట్రాఫిక్ పోలీసులు ఇక మీదట నిబంధనల విషయంలో కఠిన వైఖరి అవలంబించనున్నారు. ఇన్నాళ్లు నిబంధనలు బేఖాతరు చేసే వారిపై భారీ జరిమానాలు వేస్తున్నా వాహనదారుల్లో మార్పు రావడం లేదని భావిస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఏకంగా రాంగ్ రూట్‌లో వెళ్లే వారిపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని నిర్ణయించారు. ఒకవేళ వారు ప్రమాదానికి కారకులైతే జైలు శిక్ష కూడా పడుతుందట. 'వాహనదారులూ బీ అలర్ట్.. నిబంధనలు పాటిస్తూ.. ప్రయాణం చేయండి.. సురక్షితంగా గమ్యస్థానం చేరండి అంటూ.. సూచిస్తున్నారు.

### రోజూ సగటున 10 నుంచి 20 వరకు ప్రమాదాలు...

ప్రస్తుతం సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ పోలీసుల పరిధిలో ప్రతిరోజూ సగటున 10 నుంచి 20 వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, రాంగ్‌సైడ్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు.

### ప్రమాదాలకు కారణమైతే జైలు తప్పదు...

ఈ మధ్య కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా రాంగ్‌రూట్ డ్రైవింగ్ వల్లే ఉంటున్నాయి. రాంగ్‌రూట్ డ్రైవింగ్ వల్ల నియమాలు ఉల్లంఘించిన వారికే కాకుండా ఇతర వాహనదారులకు కూడా ప్రమాదం. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు వేసినా వారి ప్రవర్తనలో మార్పు రావడం లేదు. దీంతో కొత్తగా వచ్చిన చట్టాల ప్రకారం రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



# తెలంగాణకు చలిపంజా

**మెదక్, నవంబర్ 9 (సిరిన్యూస్) :** తెలంగాణ జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో రానున్న రోజుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. నవంబర్ 11 నుండి 19 వరకు (ప్రధానంగా 13 నుండి 17 నవంబర్ వరకు) 8-10 రోజుల పాటు చలి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. ముక్యంగా పింక్ కలర్‌లో సూచించిన జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ (10°C కంటే తక్కువ) వరకు పడి పోవచ్చునని తెలిపారు. బ్లూ కలర్ జిల్లాలు (హైదరాబాద్ సహా) ఉదయపు ఉష్ణోగ్రతలు 11°C-14°C మధ్య ఉండే అవకాశం ఉ ంది. ఆ ంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలకు సమీపంలోని దక్షిణ, తూర్పు తెలంగాణ జిల్లాల్లో మోస్తరు చలి, ఉష్ణోగ్రతలు 14°C-17°C మధ్య ఉండే అవకాశం ఉందన్నారు. సాధారణంగా ఇంత దీర్ఘకాలం చలి తీవ్రత తరచుగా ఉండదు, కానీ ఈ సంవత్సరం 8-10 రోజుల పాటు తీవ్రమైన చలి వాతావరణం ఉండ బోతోం దన్నారు. కావున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు వ హించాల న్నారు.



# సారె జహాసే అచ్చ హిందూస్తాన్ హమారా

- ఈ గీతం దేశ భక్తిని పేపంపోందిస్తుంది
- ఇక్బాల్ రాసిన గీతం ఎంతోమందికి స్పూర్తి దాయకం



**సిద్దిపేట, (సిరిన్యూస్) :**(సారె జహాసే అచ్చ హిందూస్తాన్ హమార గీతం 140 కోట్ల భారతీయులకు స్పూర్తి దాయకం అని సిద్దిపేట ముస్లిం పెద్దలు అన్వర్ శరీఫ్, అబ్దుల్ హమీద్ అన్నారు. గీత రచయిత అల్లమా మొహమ్మద్ ఇక్బాల్ 148 వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ఇక్బాల్ మినార్ వద్ద అయన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్బాల్ జయంతిని ప్రపంచ ఉర్దూదినం గా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అల్లమా ఇక్బాల్ ఒక అద్భుతమైన కవి, రచయిత, రాజకీయనాయకుడు అని అన్నారు. ఉర్దూ ఉనికిని కాపాడటానికి ఆయన కృషి అమోఘం అన్నారు. భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో అయన పాత్ర ఎనలేనిద న్నారు. చంద్రమండలం లో అడుగు పెట్టిన మొట్టమొదటి భారతీయుడు రాకేష్ శర్మ ను అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పై నుండి భారత దేశం ఎలా కనిపిస్తుందని అడిగిన ప్రశ్నకు అయన జావాబు సారె జాహాసే అచ్చ హిందూస్తాన్ హమారా అన్న మాట ఎంత స్పూర్తి ఇచ్చాయో అందరు తెలుసుకోవలన్నారు. అల్లమా ఇక్బాల్ ను స్పూర్తిగా తీసుకొని యువత ముందుకు వెళ్లాల్లని అన్నారు. కార్యక్రమంలో ఖుతుబ్,ఆరిఫ్ ముజఫ్ఫర్, పాషా, జానీ, సాజిద్, కలీం తదితరులు పాల్గొన్నారు

# ఆటో అదుపు తప్పి, నలుగురికి తీవ్ర గాయాలు




**చేగుంట, నవంబర్ 9 (సిరి న్యూస్) :** ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన మెదక్ జిల్లా చేగుంట మండలం పోలంపల్లి గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు బాధితుల వివరాల ప్రకారం చిన్నశంకరంపేట మండలం సంగాయిపల్లి గ్రామానికి చెందిన స్వామి (25), నర్సింలు (50), లక్ష్మి (60), నర్సమ్మ (40) దైవ దర్శనం కోసం చేగుంట మండలం కర్నల్ పల్లి గ్రామం లొ ఉన్న ఎల్లమ్మ ఆలయానికి దైవ దర్శనానికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. పొలంపల్లి సమీపంలో ఆటో అదుపుతప్పి రోడ్డుకింద బోల్తా పడడంతో నలుగురికి తీవ్ర గాయాల య్యాయి.స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ సమాచారం ఇవ్వగా,గాయప డిన వారిని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. సమాచారం తెలుసుకున్న చేగుంట ఎస్ ఐ 2, బిక్య నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అంజేత




**తూప్రాన్, నవంబర్ 9 (సిరి న్యూస్) :**(తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లి లో ఆదివారం రోజున మాజీ కౌన్సిలర్ అరుణ వెంకట్ గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని మట్టెల హరీష్ యాదవ్ తండ్రి కుమార్ యాదవ్ అనారోగ్య కారణంగా ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందగా సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకొన్నారు చెక్కు మంజూరు కాగా చెక్కును బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో పడాల పల్లి మాజీ కౌన్సిలర్ అరుణ వెంకట్ గౌడ్ గ్రామ యువకులు మహేష్ సుదర్శన్ మహేష్ యాదవ్ మల్లికార్జున్ గౌడ్ శకుల్ యాదవ్ మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# లోక కళ్యాణర్ధమై వీరశైవ లింగాయత్ సమాజం పాదయాత్ర



- కార్తీకమాస వనభోజనాలు

**సదాశివపేట. నవంబర్ 9 (సిరి న్యూస్):** కార్తీక మాసం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా వీరాశైవ లింగయత్ సమాజం ఆధ్వర్యంలో లోక కళ్యాణర్ధమై సార్వజనిక పాదయాత్ర కార్తీక మాస వన భోజనాలు కార్యక్రమం శ్రీ కోటి బిల్వ లింగేశ్వర క్షేత్రం, జంగమయ్య గుట్ట తంగడపల్లి గ్రామంలో కన్నుల పండువగా జరిగింది. ఉదయం బసవేశ్వర మందిరం సదాశివపేట నుండి పాదయాత్ర మొదలు కొని సూరారం క్రాస్ రోడ్ మీదుగా జంగమయ్య గుట్ట, తంగడపల్లి వరకు కోలాటం, శ్రీ తుల్జా భవాని భజన మండలి ద్వారా మహిళలు బతుకమ్మ ఆడుకుంటూ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజ్య గురువులు శివయోగి శివచర్య మహారాజ్, అవధూత గిరి మహారాజ్ బర్దిపూర్, డాక్టర్ బసవలింగ అవధూత మల్లన్న గుట్ట పాల్గొని ఆశీర్వచనలు ఇచ్చారు. అనంతరం జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ మాట్లాడుతూ వీరాశైవ లింగాయత్ సమాజం ఐక్యంగా ముందుకు వెళ్లాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన మనశాతి కలుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయి, శివరాజ్ పాటిల్, బిజెపి నాయకులు కొవ్వ సంగమేశ్వర్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు అడికె జగదీశ్వర్, మల్లికార్జున్ పాటిల్, నాయి కోటి రామప్ప, సులుగంటి సత్యవ్రత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, జిల్లా సలహాదారు అనిమిశెట్టి జయప్రకాశ్, గండిగా రాజు, సిద్దన్న పాటిల్, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ అపర్ణ పాటిల్, యువజన అధ్యక్షులు బుగ్గన్న గారి మల్లికార్జున్, ప్రశాంత్ పాటిల్, యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, సంగారెడ్డి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శివకుమార్, అరుణ కౌలాస్, మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, కార్యదర్శి గొర్రెగట్టు శారద తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**మెదక్, (సిరి న్యూస్) :**హవేలి ఘనపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన 1997-98లో 7వ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఒక్కచోట చేరి సందడి చేశారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గత స్మృతులను గుర్తు చేసుకొని, సంతోషంగా గడిపారు. విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు, నీలకంఠం. సురేఖ విద్యార్థులు పాల్గొన్నారు.

# బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం




**చేగుంట, నవంబర్ 9 (సిరి న్యూస్):** చేగుంట ప్రఖండలో కేజీఎస్ హాస్పిటల్ లో విశ్వహింద్ పరిషత్ -బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హుతాత్మా దివస్(బజరంగ్దళ్ కొఠారీ సోదరుల బలిదానం, దదీచీ మహర్షి బలిదానాలను స్మరించుకుంటూ) సందర్భంగా రక్త దాన శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నీల శ్యామ్ చేగుంట ప్రఖండ అధ్యక్షలు సోమ సురేష్ బజరంగ్దళ్ జిల్లా సంయోజక్, భువనగిరి నాగరాజు , దూడ రవీందర్ , మల్లేష్ గారు, చింతల భూపాల్ , కుమ్మరి నర్సింలు , చిక్కుడు మహేష్ ,బోనగిరి మోహన్, వేణు గౌడ్ బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సీజీఆర్ ట్రస్ట్ ప్రోత్సాహం



- సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

**గుమ్మడిదల, నవంబర్ 9 (సిరి న్యూస్) :** క్రీడల్లో యువకులు సత్తా చాటి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదల లోని ట్రస్ట్ కార్యాలయంలో వాలీబాల్ క్రీడాకారులకు ఆదివారం దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో యువకులు చక్కటి ప్రతిభను కనబరిచే వారికి సి జి ఆర్ ట్రస్ట్ ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందన్నారు. యువకులు క్రీడల్లో రాణించి జాతీయ, రాష్ట్రస్థాయితోపాటు గుమ్మడిదల గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, పెరుగుతాయని తెలిపారు. యువత క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని, ట్రస్ట్ తరపున క్రీడాకారులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కుంటి మల్లేష్, బాబు యాదవ్, మురళి యాదవ్, అరవింద్ రెడ్డి, ప్రభాకర్ చారి, ఆగం యాదవ్, నవీన్ యాదవ్,క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



# తూప్రాన్ టాటా కాపీ వద్ద రోడ్డు ప్రమాదం



**తూప్రాన్, నవంబర్ 9 (సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధి 10 వార్డ్ టాటా కాపీ వద్ద ఆదివారం రాత్రి ట్రాక్టర్ ను ఢీకొన్న బైకు వ్యవసాయ కూలీలను కూలి పనుల నిమిత్తం తీసుకెళ్తున్న ట్రాక్టర్ తిరిగి ఇంటికి వచ్చి సమయంలో టాటా కాపీ వద్ద రావెల్లి గ్రామానికి మలుపు తిరుగుతున్న సమయంలో తూప్రాన్ నుండి శివంపేట వైపు వెళుతున్న ఇమాంపూర్ కు చెందిన భాను ట్రాక్టర్ ను ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. అక్కడ జరిగిన ప్రమాదానికి కారణం సీసీ కెమెరాలు పరిశీలించి కేసు నమోదు చేస్తామన్న పోలీస్ అధికారులు



# చెట్లపై గొడ్డలి వేటు

- గుట్టుచప్పుడు కాకుండా నరికివేత
- సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకునేనా ?

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 9 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లెల్లో పట్టణాలలో చెట్లు నాటాలని కోట్ల రూపాయల నిధులు వెచ్చించి చెట్లను నాటితే కొందరు అక్రమార్కులు గుట్టుచప్పుడు కాకుండా వాటిని నరికి డబ్బులు సొమ్ముచేసుకుంటున్న అధికారులు మాత్రం మాకు మముల్లె ముఖ్యం అని అక్రమార్కులతో చేతులు కలిపి అక్రమ దందా కొనసాగిస్తున్నారు. ఆదివారం నాడు సదాశివపేట మండలం మద్దికుంట గ్రామ సమీపంలో అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను నరికి తీసుకెళ్తున్నారన్న స్థానికులు సమాచారం ఇచ్చిన వెంటనే వెళ్లిన ఫారెస్ట్ అధికారులు ఆ వాహనని తనిఖీ చేయకుండా అక్రమార్కులతో చేతులు కలిపి అట్టి అక్రమ కలప వాహనాలను వదిలి పెట్టి అమాయకంగా వెళ్లిపోయారు. ఇలాంటి అధికారులు ఉండటం వలన రోజురోజుకు అక్రమార్కులు పెరిగిపోయి అడవిని మొత్తం దోచుకున్నటున్నారు. అడవులను కాపాలి కాపాడాలి చెట్లను నరకొద్దు అని సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇస్తే కాపాడవలసిన అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి డబ్బులు దండుకుంటున్న వైనం మరోసారి బట్టబయలైందని స్థానికులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెట్లను నరికె అక్రమార్కులకు ఉచిత సలహాలు అధికారులే ఇచ్చి వాహనాలను దొడ్డి దారిన పంపిస్తూ మాకేం తెలియనట్లు వ్యవరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్రింది స్థాయి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన తుఫాన్ - ఒకరి మృతి



**సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 9 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కంది మండలం కవలంపేట వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం కవలంపేట వద్ద వేగంగా దూసుకొచ్చిన తుఫాన్ వాహనం ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో నారాయణఖేడ్ మునిసిపల్ పరిధి లోని చాంద్ ఖాన్ పల్లికి గ్రామానికి చెందిన శనిగారం బాలయ్య (50) అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం దాటికి తుఫాన్ వాహనం ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. బాధితులకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉన్నది.

# భార్యపై అనుమానంతో బ్యాట్‌తో కొట్టి చంపిన భర్త

- అనాధలైన ఇద్దరు పిల్లలు



**అమీన్ పూర్, నవంబర్ 9 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ పరిధిలోని కె ఎస్ ఆర్ కాలనీ విష్ణుప్రియ ఎన్ క్లేవ్ అపార్ట్మెంట్ లో భార్యపై అనుమానంతో బ్యాటుతో కొట్టి చంపిన భర్త, సిఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం, గుంటూరు పట్టణానికి చెందిన వెంకట బ్రహ్మం, కృష్ణవేణికి 2005లో వివాహం జరిగి ఇద్దరు పిల్లలతో అమీన్ పూర్ లోని కేఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. భార్య కృష్ణవేణి కోహీర్ డీసీసీబీ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ గ పనిచేస్తుండగ. భర్త వెంకటబ్రహ్మం రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నాడు, సజావుగా సాగుతున్న వీరి సంసారంలో గత కొంతకాలంగ భార్య కృష్ణవేణి పై భర్త అనుమానం పెంచుకున్నాడు. ఆదివారం ఉదయం ఈ విషయంపై ఇద్దరి మధ్య గొడవ జరగడంతో కోపోద్రికుడైన వెంకట బ్రహ్మయ్య ఇంట్లో ఉన్న బ్యాట్ తో కృష్ణవేణి తలపై గట్టిగా కొట్టడంతో తీవ్ర గాయమై కృష్ణవేణి అక్కడికక్కడే మరణించింది, వీరికి ఇద్దరు పిల్లలు పాప ఇంటర్, కొడుకు 8 వ తరగతి చదువుతున్నారు. పాప హాస్టల్ లో ఉండగా కొడుకు ఆడుకోవడానికి బయటకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులు, మరియు క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్



**సదాశివపేట.నవంబర్ 9 (సిరి న్యూస్) :** భారత్ పాన్ మహల్ పాన్ షాప్ ను ప్రారంభించిన సంగారెడ్డి చింతా ప్రభాకర్ తనయులు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చింతా సాయినాథ్. సదాశివపేట మండలం కంభాలపల్లి గ్రామ శివారులో భారత్ పెట్రోల్ బంక్ ముందు కంబాలపల్లి గ్రామానికి చెందిన యువకులు ఆసీఫ్ మరియు ఆరీఫ్ అన్నదమ్ములు పాన్ షాప్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిది చింతా సాయినాథ్ విచ్చేసి ప్రారంభించారు.చింత సాయినాథ్ మాట్లాడుతూ పాన్ షాప్ యజమానులను అభినందించి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని కోరడం జరిగనది. యువత వ్యాపారరంగంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు పెద్దగొల్ల అంజనేయిలు, ప్రధాన కార్యదర్శి ఆరీఫోద్దీన్, కంభాలపల్లి తాజా మాజీ సర్పంచ్ శ్రీహరి, ఉపసర్పంచులు సుభాష్ జానిమియా వార్డ్ మెంబర్లు , షఫీ, మాజీ ఎస్ యం సి ఛైర్మెన్ శేఖర్, నాయకులు శ్రీశైలం, వీరయ్య, జంగయ్య, జలీల్, మహేష్, యాదయ్య, చిన్న, నాని, ఖలీల్,సద్దాం, సంతోష్,శేఖర్, కమ్రుద్దీన్, జమీర్, ఫయాజ్, గౌస్, అఖిల్, రవి, రామయ్య, మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే కొనుగోలు కేంద్రాలు



**అందోల్ నవంబర్ 9 సిరి న్యూస్ :** అందోల్ నియోజకవర్గం అందోల్ మండల్ కేంద్రంలోని ఎక్కడ చూసినా కుప్పలు కుప్పలుగా వరి ధాన్యం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల గురించి రైతు పండించిన ప్రతి వరి ధాన్యం తీసుకుంటామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వరి ధాన్యం మాత్రం రోడ్ల పైనే పరిమితమైంది. మండలంలోని జాతీయ రహదారి అనుకొని ఉన్న దాదాపు చాలా గ్రామాలలో చూస్తే పూర్తిగా వరి ధాన్యం జాతీయ రహదారి ఇరువైపులా దారి పొడవున కుప్పలు కుప్పలుగా ఉండటం. వారి ధాన్యం కొనుగోలు లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎక్కడ చూసినా వరి కొనుగోలు కేంద్రాలు సిబ్బంది ఐకెపి సొసైటీ సిబ్బంది కానీ ఎక్కడ కనిపించిన దాఖలు లేవు. పేరుకు మాత్రం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని చెప్పి వరి కొనుగోలు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఎంతో కష్టపడి పండించిన పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇబ్బందుల పాలు చేస్తుందని రైతుల గోడు వినిపిస్తున్నాయి. ఈ వరి కొలువను ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తారు మా అప్పులు ఎప్పుడు తీరుస్తాము అని తీవ్ర ఇబ్బందులకు రైతులు గురవుతున్నారు.

# మిత్రత్వం పెంపొందించే వన భోజనాలు

- నవ్య ది గ్రాండ్ కాలనీలో కార్తీక మాస వన భోజనాలు





**పటాన్ చెరు,నవంబర్, 9 (సిరి న్యూస్) :** సమాజంలో వ్యక్తుల మధ్య సంబంధాలు మరింత పెంపొందించేందుకు కార్తీక వన భోజనాలు ఎంతో దోహద పడతాయని నవ్య ది గ్రాండ్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కే వి రవీందర్ అన్నారు. ఆదివారం నాడు కాలనీ లో నిర్వహించిన కార్తీక మాస వన భోజనాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించిన సందర్భంగా. ఆయన మాట్లాడారు. వ్యక్తుల మధ్య సత్సంబంధాలు పెరిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడతాయన్నారు. కాలనీ సభ్యులు అందరు ఏకతాటి పై ఉండి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. ఇందులో కాలిని సంక్షేమ సంఘం నాయకులు హరి గోపాల్, రంగయ్య నాయుడు, కాశీ, వంశీ, రణధీర్, ఆశ, రాజేష్, అలేఖ్య, వెంకటేశ్, వికాస్, వెంకట్ రెడ్డి, శ్యామల, అనూష, నరేందర్, శ్రీజ, ఫణి, రాజు, మౌనిక, డాక్టర్ బట్టు లక్ష్మీ నారాయణ, స్వరూప, రిషి వర్ధన్ రెడ్డి, అన్సారీ తదితరులు పాల్గొన్నారు.